రమావత్ కనిలాల్ చిత్రపటం వద్ద నివాళులర్పిస్తున్న
మాజీ మంత్రులు కేటీఆర్, జగదీశ్‌రెడ్డి, శ్రీనివాస్‌గౌడ్,పక్కన మాజీ ఎమ్మెల్యే రవీంద్రకుమార్

రవీంద్రకుమార్‌కు మాజీ మంత్రి కేటీఆర్ పరామర్శ

చందంపేట(దేవరకొండ), మే 21 : బీఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు, దేవరకొండ మాజీ ఎమ్మెల్యే రమావత్ రవీంద్రకుమార్ తండ్రి కనిలాల్‌నాయక్ ఇటీవల మృతి చెందారు. దాంతో మాజీ మంత్రి, సిరిసిల్ల ఎమ్మెల్యే, బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, కేటీఆర్ మంగళవారం రవీంద్రకుమార్ పరామర్శించారు. కనిలాల్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పౌర సరఫరాల శాఖలో ప్రభుత్వ ఉద్యోగిగా పని చేసి ఉద్యోగ విరమణ అనంతరం గ్రామానికి సేవ చేయాలనే ఉద్దేశంతో ప్రజా జీవితంలోకి వచ్చిన కనిలాల్‌నాయక్ ఏకగ్రీవంగా సర్పంచ్‌గా ఎన్నికతయ్యారని గుర్తు చేశారు. కేటీఆర్ వెంట మాజీ మంత్రులు గుంటకండ్ల జగదీశ్‌రెడ్డి, సత్యవతి రాథోడ్, శ్రీనివాస్‌గౌడ్, ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్‌రెడ్డి జడ్పీ చైర్మన్ బండా నరేందర్‌రెడ్డి, బీఆర్ఎస్ ఎంపీ అభ్యర్థులు కంచర్ల కృష్ణారెడ్డి, ఆర్ఎస్.ప్రవీణ్‌కుమార్, మాజీ ఎమ్మెల్యేలు కంచర్ల భూపాల్‌రెడ్డి, గువ్వల బాలరాజు, గాదరి కిశోర్‌కుమార్, పైళ్ల శేఖర్‌రెడ్డి, డీసీసీబీ చైర్మన్ గొంగిడి మహేందర్‌రెడ్డి, బాలరాజుయాదవ్, డిండి ఎంపీపీ సునీతాజనార్దన్‌రావు, బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు టీవీఎన్.రెడ్డి, దర్మా నాయక్, వల్లపురెడ్డి, వెంకటేశ్వర్‌రావు, లోకసాని తిరుపతయ్య, చింతపల్లి జడ్పీటీసీ కంకణాల ప్రవీణ వెంకట్‌రెడ్డి, బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు గాజుల ఆంజనేయులు, కేతావత్ బీ ల్యానాయక్, నేనావత్ కిషన్‌నాయక్, వైస్ ఎంపీపీ చింతపల్లి సుభాశ్, ప్రవీణ్‌రెడ్డి, శ్రీనివాస్‌గౌడ్, శంకర్‌నాయక్, వేముల రాజు, బొడ్డుపల్లి కృష్ణ, సత్యనారాయణ, బాలవర్ధి రాజు, రవీందర్‌నాయక్, బాలయ్య, వెంకటయ్య, కడారి అంజయ్య ఉన్నారు.

బీఆర్ఎస్ బలోపేతానికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలి

- అచ్చం పేట మాజీ ఎమ్మెల్యే గువ్వల బాలరాజ్

బాలరాజ్‌తో బీఆర్ఎస్ రాష్ట్రనాయకుడు వెంకట్‌రెడ్డి, ఆపార్టీ శ్రేణులు

మాల్, మే 21 : బీఆర్ఎస్ పార్టీ బలోపేతానికి ప్రతి కార్యకర్త కృషి చేయాలని అచ్చంపేట మాజీ ఎమ్మెల్యే గువ్వల బాలరాజ్ అన్నారు. దేవరకొండ నుంచి హైదరాబాద్‌కు వెళ్తూ చింతపల్లి సాయి బాబా ఆలయం వద్ద కొద్దిసేపు ఆగారు. ఈ సందర్భంగా బీఆర్ఎస్ రాష్ట్ర నాయకుడు కంకణాల వెంకట్‌రెడ్డి, పార్టీ శ్రేణులు ఆయనను సన్మానించారు. ఆయన బీఆర్ఎస్ నాయకుడు ఏడుదొడ్ల రవీందర్‌రెడ్డి, పార్టీ నాయకులు, కార్యకర్తలు ఉన్నారు.

ఎంజీయూ బీఈడీ, డిగ్రీ ఫలితాలు విడుదల

ఫలితాలను విడుదల చేస్తున్న వీసీ గోపాల్‌రెడ్డి

రామగిరి, మే 21 : మహాత్మా గాంధీ యూనివర్సిటీ పరిధిలో ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా ఉన్న బీఈడీ కళాశాలల 2023-24 విద్యా సంవత్సరం ప్రథమ సెమిస్టర్ రెగ్యులర్, డిగ్రీ ఇయర్ వైజ్ బ్యాక్‌లాగ్ పరీక్షల ఫలితాలను మంగళవారం వీసీ సీహెచ్.గోపాల్‌రెడ్డి మంగళవారం ఆన్‌లైన్‌లో విడుదల చేశారు. ఫలితాలను www.mguniv ersity.ac.inలో అందుబాటులో ఉంచినట్లు పరీక్షల నియంత్రణాధికారి డాక్టర్ జి.ఉపేందర్‌రెడ్డి తెలిపారు. కార్యక్రమంలో ఇన్‌చార్జి రిజిస్ట్రార్ అల్వాల రవి, అసిస్టెంట్ పరీక్షల నియంత్రణాధికారి లక్ష్మీప్రభ ఉన్నారు.

ఫలితాలు ఇలా..

- బీఈడీ సెమిస్టర్ -1 పరీక్షలకు 2,620 మంది విద్యార్థులు హాజరు కాగా 1,828 మంది ఉత్తీర్ణత సాధించారు. 789మంది ప్రమోట్ అయ్యారు.
- డిగ్రీ ఇయర్ వైజ్ బ్యాక్ లాగ్ పరీక్షలల్లో ప్రథమ సంవత్సరంలో 443 మందికి 198 మంది, ద్వితీయ సంవత్సరంలో 549మందికి 251 మంది, తృతీయ సంవత్సరంలో 1,051మందికి 556 మంది ఉత్తీర్ణులయ్యారు.

తాటి చెట్టు పైనుంచి పడి గీత కార్మికుడి మృతి

మునుగోడు, మే21 : తాటి చెట్టు పైనుంచి జారిపడి గీత కార్మికుడు మృతి చెందిన ఘటన మండలంలోని ఊకొండి గ్రామంలో మంగళవారం ఉదయం జరిగింది. స్థానికులు, పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. గ్రామానికి చెందిన నకిరేకంటి అంజయ్య(58) రోజు మాదిరిగా తాటి చెట్టు ఎక్కి కల్లు తీసి కిందికి దిగుతుండగా మోకు గొలుసు తెగి కింద పడడంతో బలమైన గాయాలయ్యాయి. పక్కనే తాళ్ల ఎక్కుతున్న గీత కార్మికులు అంజయ్య కుటుంబ సభ్యులకు సమాచారం ఇవ్వగా జిల్లా ఆస్పత్రికి తరలించారు. డాక్టర్లు ప్రాథమిక చికిత్స లు అందించారు. అనంతరం. హైదరాబాద్‌కు తీసుకెళ్తుండగా మార్గమధ్యంలోమృతి చెం దాడు. అంజయ్యకు ముగ్గురు కుమారులు, ఇద్దరు కుమార్తెలు ఉన్నారు. కుమారుల ఫిర్యాదు మేరకు కేసు దర్యాప్తు చేస్తున్నట్లు వెంకటేశ్వర్లు తెలిపారు.

ఎస్సీఆర్ పాఠశాలలకు గుర్తింపు లేదు : డీఈఓ

రామగిరి, మే 20 : కొండమల్లేపల్లి మండల కేంద్రంలోని ఎస్సీఆర్ పాఠశాలకు, నల్లగొండ జిల్లా కేంద్రంలోని దేవరకొండ రోడ్డు సిద్ధార్థ కాలనీలో నిర్వహిస్తున్న ఎస్సీఆర్ పాఠశాలలకు ప్రభుత్వ గుర్తింపు లేదని డీఈఓ భిక్షపతి మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. తల్లిదండ్రులు పాఠశాల్లో పిల్లలను చేర్పించవద్దని సూచించారు. సర్వేపల్లి రాధాకృష్ణ ఎడ్యుకేషన్ సొసైటీ వారు నిబంధనలు అతిక్రమించి అడ్మిషన్లు చేస్తే వారిపై శాఖ పరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్
NAMASTHE TELANGANA CLASSIFIEDS

WANTED
★ఒమేగా హోంకేర్ నందు వృద్ధులను, పేషెంట్స్‌ను, పిల్లలను చూసుకొనుటకు, ఇంటిపని, వంటపని చేయుటకు వర్కర్స్, నర్సులు కావలెను. ఉచిత వసతి, భోజనం.
జీతం: 20K. Ph: 8977639662 / 8977639663.
NT-327722-All

గమనిక
క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన తీరులో క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

మీకు కావలసిన సమాచారం కొరకు సులభమైన మార్గం...
మన "నమస్తే తెలంగాణ" క్లాసిఫైడ్స్‌లో ప్రకటన ఇవ్వడం...
ప్రతి 4 లైన్ల క్లాసిఫైడ్‌కు 200/-
ప్రతి అదనపు లైన్‌కు 50/-
Note: 3+1 Scheme Available
Minimum 4 Lines,
Extra Line - Extra Amount
5% GST అదనం
నమస్తే తెలంగాణ యూనిట్ కార్యాలయం,
గ్రా: చర్లపల్లి, మం: నల్లగొండ.
నల్లగొండ: 9182777626 | నల్లగొండ: 9182777635 | దేవరకొండ: 9182777635
హాలియా: 9182777059 | సూర్యాపేట: 9182777630 | భువనగిరి: 9182777638
మిర్యాలగూడ: 9182777059 | కోదాడ: 9182777196 | తొలుపుల్ల: 9182777638

న్యాయవాదులు న్యాయంగా ఆలోచించి ఓటు వేయాలి

- బీఆర్ఎస్ ఎమ్మెల్సీ అభ్యర్థి రాకేశ్‌రెడ్డికి తొలి ప్రాధాన్యత ఓటు వేయాలి
- మాజీ మంత్రులు ఎమ్మెల్యే గుంటకండ్ల జగదీశ్‌రెడ్డి, శ్రీనివాస్‌గౌడ్

సమావేశంలో మాట్లాడుతున్న మాజీ మంత్రి గుంటకండ్ల జగదీశ్‌రెడ్డి,
పక్కన మాజీ మంత్రి శ్రీనివాస్‌గౌడ్ , మాజీ ఎమ్మెల్యే కంచర్ల, బీఆర్ఎస్ అభ్యర్థి రాకేశ్‌రెడ్డి

రామగిరి, మే 21 : న్యాయవాదులు .. న్యాయంగా ఆలోచించి నల్లగొండ-ఖమ్మం-వరంగల్‌పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో బీఆర్ఎస్ బలపర్చిన ఏనుగుల రాకేశ్‌రెడ్డికి తొలి ప్రాధాన్యత ఓటు వేసి గెలిపించాలని సూర్యాపేట ఎమ్మెల్యే, మాజీ మంత్రి గుంటకండ్ల జగదీశ్‌రెడ్డి, మాజీ మంత్రి శ్రీనివాస్‌గౌడ్ పిలుపునిచ్చారు. ఎమ్మెల్సీ ఎన్నికల ప్రచారంలో భాగంగా మంగళవారం జిల్లా కోర్టు ఆవరణలోని బార్ అసోసియేషన్‌లో న్యాయవాదులతో నిర్వహించిన సమావేశంలో వారు మాట్లాడారు. పట్టభద్రులకు న్యాయం జరుగాలంటే కచ్చితంగా ప్రతి ఒక్కరూ ఏనుగుల రాకేశ్‌రెడ్డికి మొదటి ప్రాధాన్యత ఓటు వేయాలని కోరారు. అభ్యర్థుల వ్యక్తిత్వాన్ని చూసి గ్రాడ్యుయేట్ ఓటర్లు ఓటు వేయాలని సూచించారు. ప్రభుత్వాన్ని నిలదీసే అభ్యర్థిని గెలిపించాలని కోరారు. ఇప్పటి వరకు కాంగ్రెస్ సర్కార్ అధికారంలోకి వచ్చిన నాటి నుంచి ఎలాంటి హామీలను అమలు చేయకపోగా ప్రజలను మోసం చేస్తున్నదని ఆవేదన వ్యక్తం చేశారు. సమావేశంలో బీఆర్ఎస్ ఎమ్మెల్సీ అభ్యర్థి రాకేశ్‌రెడ్డి, ఎంపీ అభ్యర్థి ఆర్ఎస్ ప్రవీణ్‌కుమార్, మాజీ ఎమ్మెల్యే కంచర్ల భూపాల్‌రెడ్డి, బార్ అసోసియేషన్ వైస్ ప్రెసిడెంట్ కల్యాణ చక్రవర్తి, సీనియర్ న్యాయవాదులు గుండు వెంకటేశ్వర్లు, లొడంగి గోవర్ధన్, శంకరయ్య, మందా నగేశ్, జి.జవహర్‌లాల్, కె.జవహర్‌లాల్, లింగయ్యగౌడ్ పాల్గొన్నారు.

రాకేశ్‌రెడ్డికి మొదటి ప్రాధాన్యత ఓటు వేసి గెలిపించాలి

- బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు వెంకన్నగౌడ్

శాలిగౌరారంలో ఓటు అభ్యర్థిస్తున్న బీఆర్ఎస్ నాయకులు

శాలిగౌరారం, మే 21 : నల్లగొండ-ఖమ్మం- వరంగల్ పట్టభద్రుల బీఆర్ఎస్ ఎమ్మెల్సీ అభ్యర్థి ఏనుగుల రాకేశ్‌రెడ్డికి మొదటి ప్రాధాన్యత ఓటు వేసి గెలిపించాలని ఆ పార్టీ మండలాధ్యక్షుడు ఐతగోని వెంకన్నగౌడ్ కోరారు. ఎమ్మెల్సీ ఎన్నికల ప్రచారంలో భాగంగా మంగళవారం మండలకేంద్రంలో మండల బీఆర్ఎస్ నాయకులతో కలిసి ప్రచారం చేపట్టారు. పట్టభద్రులు బీఆర్ఎస్‌కు ఓటు వేయాలని అభ్యర్థించారు. విద్యావేత్త అయిన రాకేశ్‌రెడ్డిని గెలిపిస్తేనే పట్టభద్రుల సమస్యలు తీరుతాయన్నారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ మండల ప్రధాన కార్యదర్శి చాడ హతీశ్‌రెడ్డి, మామిడి సర్వయ్య, కట్ట వెంకట్‌రెడ్డి, గుజిలాల్ శేఖర్‌బాబు, దాసరి వెంకన్న, చిరబోయిన శ్రీనివాస్, మామిడి రమేశ్ పాల్గొన్నారు.

30 నుంచి అభయాంజనేయ స్వామి ఆలయ వార్షికోత్సవాలు

బ్రోచర్ ఆవిష్కరిస్తున్న ఎమ్మెల్యే వీరేశం, ఆలయ కమిటీ సభ్యులు

నకిరేకల్, మే 21 : అభయాంజనేయ స్వామి ఆలయ 14వ వార్షికోత్సవం బ్రోచర్‌ను ఎమ్మెల్యే వేముల వీరేశం నకిరేకల్ పట్టణంలో మంగళవారం ఆవిష్కరించారు. ఈ నెల 30 నుంచి జూన్ 1 వరకు నిర్వహించనున్నట్లు ఆలయ చైర్మన్ కోటగిరి శ్రీనివాస్ తెలిపారు. 30న శ్రీమాన్ ఆర్కే వేదాంతం సుందరకాండలో హనుమాన్ వైభవం ఉపన్యాసం, 31న పద్మాలయ ఆచార్యతో సీతా కల్యాణ హరికథ, 1న హనుమాన్ జయంతిని పురస్కరించుకుని అభయాంజనేయ స్వామి కల్యాణ మహోత్సవం అనంతరం మధ్యాహ్నం ఒంటి గంటకు అన్నప్రసాద వితరణ ఉంటుందని పేర్కొన్నారు. కార్యక్రమంలో ఆలయ కమిటీ మాజీ చైర్మన్ గజ్జెల సూర్య ప్రకాశ్‌రావు, సభ్యులు వీరవెల్లి రఘునాథ్, గర్రె శ్రీనివాస్, పబ్బతి వెంకన్న, బచ్చు హనుమంతు పాల్గొన్నారు.

మూసీకి 812.14 క్యూసెక్కుల ఇన్ ఫ్లో

మూసీ ప్రాజెక్టు

కేతేపల్లి, మే 21 : అకాల వర్షాలతో మూసీ ప్రాజెక్టుకు ఎగువ ప్రాంతాల నుంచి భారీగా వరద నీరు వచ్చి చేరుతుంది. నాలుగు రోజులుగా ఇన్‌ఫ్లో 1000 క్యూసెక్కులు రాగా మంగళవారం 812.14 క్యూసెక్కుల ఇన్‌ఫ్లో కొనసాగింది. గత నెల మొదటి వారంలో యాసంగి సీజన్‌లో ప్రాజెక్టు కుడి, ఎడమ కాల్వకు నీటి విడుదల నిలిపి వేసే సమయానికి ప్రాజెక్టు నీటి మట్టం 618.18 అడుగులు ఉంది. వర్షాల వల్ల నెల రోజుల లోపల 14 అడుగుల మేర నీటిమట్టం పెరిగింది. ప్రాజెక్టు పూర్తిస్థాయి నీటిమట్టం 645(4.46 టీఎంసీలు)అడుగులు కాగా ప్రస్తుతం 632.30 (1.73 టీఎంసీలు) అడుగులకు చేరుకుంది.ప్రాజెక్టు క్రమంగా నిండు తుండడంతో ఆయకట్టు రైతులు రైతులు ఆనందం వ్యక్తం చేస్తున్నారు.

నేడు విద్యుత్ సరఫరాలో అంతరాయం

నల్లగొండ సిటీ, మే 21 :11 కేవీ విద్యుత్ లైన్ల కింద ఉన్న చెట్లను తొలగించేందుకు వివిధ ప్రాంతాల్లో బుధవారం విద్యుత్ సరఫరా నిలిపివేస్తున్న అధికారులు మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఉదయం 7 నుంచి 9 గంటల వరకు ప్రకాశం బజార్, కోర్టు, రిజిస్ట్రేషన్ కార్యాలయం, మున్సిపల్, జడ్పీ కార్యాలయం, పద్మావతికాలనీ, క్రాంతినగర్,రామ్‌నగర్, మహిళా ప్రాంగణం, మిర్యాగూడరోడ్డు తదితర ప్రాంతాల్లో సరఫరా నిలిపివేయనున్నట్లు పేర్కొన్నారు.

నిడమనూరులో..

నిడమనూరు : మండలంలోని ముకుందాపురం 11 కేవీ ఫీడర్ నిర్వహణ మరమ్మతుల నేపథ్యంలో బుధవారం విద్యుత్ సరఫరా లో అంతరాయం ఏర్పడనున్నట్లు ఏఈ వెంకటేశం మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఉదయం 7.30 నుంచి 10.30 గంటల వరకు సరఫరా నిలపివేయనున్నట్లు పేర్కొన్నారు. ఫీడర్ పరిధిలోని విద్యుత్ వినియోగదారులు సహకరించాలని కోరారు.

రైతులకు భూసార విశ్లేషణ పత్రాల అందజేత

భూసార విశ్లేషణ పత్రాలు అందిస్తున్న ఏడీఏ ఎల్లయ్య

మునుగోడు,మే 21 : రైతుల అభ్యున్నతి కోసం రాష్ట్ర ప్రభుత్వం కృషి చేస్తున్నదని ఏడీఏ ఎల్లయ్య అన్నారు. మండలంలోని పులిపలుపుల వ్యవసాయ క్లస్టర్ పరిధిలోని రైతులకు భూసార పరిరక్షణ పథకం ద్వారా నిర్వహించిన భూసార పరీక్ష విశ్లేషణ పత్రాలను మంగళవారం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతుల భూమి నుంచి మట్టిని సేకరించి పరీక్షలు నిర్వహించినట్లు తెలిపారు. భూమిలో ఉన్న పోషకాలను వివరిస్తూ ఉన్న విశ్లేషణ పత్రాన్ని రైతులకు అందజేసి పలు సూచనలు చేశారు.కార్యక్రమంలో ఏఈఓ మాదగోని నర్సింహగౌడ్, రిలయన్స్ ఫౌండేషన్ ప్రతినిధి చరణ్. రైతులు కమ్మంపాటి రామకృష్ణ, బొల్గూరి రవి, ఉశయ్య, శ్రీశైలం, పందుల యాదయ్య పాల్గొన్నారు.

ముగిసిన నెల్లిబండ లింగమంతుల జాతర

నకిరేకల్, మే 21 : మండలంలోని నెల్లిబండ గుట్టపై లింగమంతుల స్వామి, సొడమ్మ గట్టు జాతర మంగళవారం ముగిసింది. మహబూబాబాద్ నుంచి వచ్చిన బైకానీ పూజారులు గుట్టపై పసుపు, కుంకుమతో చంద్రపట్నం వేసి పూజలు నిర్వహించారు. అంతకుముందు బైకానీ పూజారులు యాదవ రాజుల కథను బోధించారు. అనంతరం దేవరపెట్టను గుట్టపై నుంచి మిద్దెగూడెం గ్రామానికి తరలించినట్లు ఆలయ చైర్మన్ యానాల యాదగిరిరెడ్డి తెలిపారు. పూజల్లో డైరెక్టర్లు బాతుక లింగస్వామి, ఆడెపు సతీశ్, బోయిళ్ల అశ్విని, గుడుగుంట్ల శివశంకర్, వీరబోయిన అబ్బయ్య పాల్గొన్నారు.

చంద్రపట్నం వేసి పూజలు చేస్తున్న బైకానీ పూజారులు

నిరుద్యోగుల సమస్యల పరిష్కారానికి కృషి

- బీఆర్ఎస్ ఎమ్మెల్సీ అభ్యర్థి రాకేశ్‌రెడ్డి

మిర్యాలగూడ: నిరుద్యోగుల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని, ఎన్నికల్లో గ్రాడ్యుయేట్లు, తనకు అండగా నిలువాలని బీఆర్ఎస్ ఎమ్మెల్సీ అభ్యర్థి రాకేశ్‌రెడ్డి కోరారు. పట్టణంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల ఆవరణం, ఎన్ఎస్పీ క్యాంప్ గ్రౌండ్‌లో ఉదయం వాకర్స్‌ను కలిసి కారు గుర్తుకు ఓటు వేయాలని అభ్యర్థించారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వం 1.70 లక్షల ప్రభుత్వ ఉద్యోగాలను భర్తీ చేశారని, పరోక్షంగా ప్రైవేట్ రంగంలో 20 లక్షలకు పైగా ఉద్యోగ, ఉపాధి అవకాశాలు కల్పించారని గుర్తు చేశారు. తనను గెలిపిస్తే ఖాళీగా ఉన్న ఉద్యోగాలను భర్తీ చేయాలని ప్రభుత్వంపై ఒత్తిడి తీసుకొస్తానని తెలిపారు. ఆయన వెంట ఫుడ్ కార్పొరేషన్ మాజీ చైర్మన్ మేడె రాజీవ్‌సాగర్, రాష్ట్ర నాయకులు అన్నభీమోజు నాగార్జునచారి, బీఆర్ఎస్ యువ నాయకుడు నల్లమోతు సిద్ధార్థ, బీఆర్ఎస్వీ రాష్ట్ర కార్యదర్శి ఎండీ.షోయబ్, జొన్నలగడ్డ రంగారెడ్డి, పశ్యా శ్రీనివాస్‌రెడ్డి, రవినాయక్, దినేశ్, మన్నెం శ్రీనివాస్‌రెడ్డి, పునాటి లక్ష్మీనారాయణ, కృష్ణ, కరీం, హబీబ్, తిరందాసు విష్ణు, గుడిసె దుర్గాప్రసాద్, రామస్వామి, గౌస్, ఆకారపు సైదులు, మాజీ సర్పంచ్ రవీందర్‌నాయక్, ఫయాజ్, రాంబాబు, ఇమ్రాన్, శ్రవణ్‌రెడ్డి, ఆసిమ్ పాల్గొన్నారు.

ప్రభుత్వ జూనియర్ కళాశాలలో మార్నింగ్ వాకర్స్‌ను
ఓటు అభ్యర్థిస్తున్న బీఆర్ఎస్ ఎమ్మెల్సీ అభ్యర్థి రాకేశ్‌రెడ్డి

26న విశ్వబ్రాహ్మణ వివాహ పరిచయ వేదిక

రామగిరి, మే 21 : ఈనెల 26న భువనగిరి సమీపంలోని రాయగిరిలో గల తంగళ్లపల్లి రవికుమార్ వ్యవసాయ క్షేత్రంలో విశ్వబ్రాహ్మణ ఉచిత వివాహ పరిచయ వేదిక, విశ్వకర్మ ఆత్మీయ సమావేశం నిర్వహిస్తున్నట్లు విశ్వకర్మ ఫౌండేషన్ వ్యవస్థాపకుడు అడ్లూరి రవీంద్రచారి మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఉదయం 10:30 నుంచి సాయంత్రం 4:30 గంటల వరకు కార్యక్రమం సాగుతుందని అందరూ ఆహ్వానితులేనని భోజన సదుపాయాలు ఏర్పాటు చేశామన్నారు. పూర్తి వివరాలకు 98481 99744లో సంప్రదించాలని సూచించారు.

పీఎం రాష్ట్రీయ బాల పురస్కార్‌కు దరఖాస్తులు

నీలగిరి, మే 21 : వివిధ రంగాల్లో ప్రతిభ కనబర్చిన ఐదు నుంచి 18 యేండ్ల లోపు బాలబాలికలకు అందించే ప్రధానమంత్రి రాష్ట్రీయ బాల పురస్కార్-2025 కోసం ఆసక్తి కలిగిన వారు జూలై 31లోగా దరఖాస్తు చేసుకోవాలని జిల్లా సంక్షేమ అధికారి బి.సక్కుబాయి మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. నూతన అవిష్కరణ, సోషల్ సర్వీసెస్, ప్రకృతి, క్రీడలు, కళలు, సాహిత్యం, సైన్స్‌అండ్‌టెక్నాలజీ రంగాల్లో ప్రతిభ కనబర్చిన బాలలకు వ్యక్తిగతంగా అవార్డులు అందజేయనున్నట్లు పేర్కొన్నారు. దరఖాస్తులు https// awards. gov.in వెబ్‌సైట్‌లో సమర్పించాలని సూచించారు.

'బాలిక మృతికి కారణమైన యశ్వంత్‌ను శిక్షించాలి'

మిర్యాలగూడ, మే 21 : మండలంలోని ఊట్లపల్లి గ్రామానికి చెందిన మైనర్ ఆత్మహత్యకు కారణమైన తక్కెళ్లపాడు గ్రామానికి చెందిన దేశబోయిన యశ్వంత్‌ను శిక్షించాలని డిమాండ్ చేస్తూ ఐద్వా, కేవీపీఎస్, వ్యవసాయ కార్మిక సంఘం నాయకురాలు డిమాండ్ చేశారు. సోమవారం రాత్రి బాలిక కుటుంబసభ్యులను పరామర్శించి మాట్లాడారు. బాలిక ఇంటికి అక్రమంగా చొరబడి హింసించిన యశ్వంత్‌పై ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని ఐద్వా జిల్లా సహాయ కార్యదర్శి పాదూరి గోవర్ధని, కేవీపీఎస్ రాష్ట్ర కమిటీ సభ్యురాలు కోడిరెక్క రాధిక డిమాండ్ చేశారు. మృతురాలి కుటుంబానికి ప్రభుత్వం ఆదుకోని రూ.10 లక్షలు అందించాలని కోరారు. కార్యక్రమంలో ఐద్వా జిల్లా కమిటీ సభ్యులు తంగెళ్ల నాగమణి, వేములపల్లి మాజీ జడ్పీటీసీ చింతకుంట్ల లక్ష్మమ్మ, పెంటమళ్ల సుకన్య, శైలజ ఉన్నారు.

క్రీడాకారులకు అల్పాహారం

చిట్యాల, మే 21 : మండలంలోని ఉరుమడ్లలో రాష్ట్ర యువజన, క్రీడా శాఖ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న వేసవి హాకీ శిక్షణ శిబిరంలోని క్రీడాకారులకు బీఆర్ఎస్ గ్రామ శాఖ అధ్యక్షుడు ఉయ్యాల నాగరాజు మంగళవారం పండ్లు, అల్పాహారం పంపిణీ చేశారు. కార్యక్రమంలో హాకీ కోచ్ గంగాపురం రాము, కొండ పరమేశ్, హాకీ జాతీయ క్రీడాకారి మర్రి కల్పన, ఉయ్యాల లింగస్వామి, పాకాల లింగస్వామి, నరేశ్ పాల్గొన్నారు.

వేంకటేశ్వర ఆలయంలో హోమం

హాలియా. మే 21 : నృసింహ జయంతి సందర్భంగా హాలియాలోని వేంకటేశ్వర స్వామి ఆలయంలో నృసింహా మూలమంత్ర హోమం, సుదర్శన పెరుమాళ్ల ఉత్సవ విగ్రహప్రాణ ప్రతిష్ఠ మంగళవారం నిర్వహించారు. అనంతరం హోమం అనంతరం భక్తులకు తీర్థప్రసాదాలు అందజేశారు. కార్యక్రమంలో అర్చకులు గోవర్ధన రాఘవాచార్యులు, భక్తులు పాల్గొన్నారు.

హోమంలో పాల్గొన్న భక్తులు

ఆర్థిక సాయం

చిట్యాల, మే 21 : మండలంలోని గుండ్రాంపల్లికి చెందిన బీఆర్ఎస్ కార్యకర్త పానుగుళ్ల వెంకటేశం ఇటీవల అనారోగ్యంతో మృతి చెందాడు. దాంతో బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు సేకరించిన రూ. 35 వేలను మృతుడి కుటుంబ సభ్యులకు మంగళవారం అందజేసి, వారిని పరామర్శించారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ గ్రామ శాఖ అధ్యక్షుడు బత్తుల నర్సింహ, సింగిల్ విండో మాజీ చైర్మన్ రాచకొండ కిష్టయ్య, కోయగూర నర్సింహ, మహ్మద్ వాజీద్, భీమిడి చినవెంకట్‌రెడ్డి, గోపగోని నర్సింహ, బుస్సు భిక్షపతి, రవీందర్ పాల్గొన్నారు.

లారీ డ్రైవర్ వైద్య ఖర్చుల కోసం ..

మండలంలోని చిన్నకాపర్తికి చెందిన లారీ డ్రైవర్ మెట్టు రాకేశ్ అనారోగ్యంతో ఇంటి వద్దనే ఉంటూ ఆర్థికంగా ఇబ్బందులు పడుతున్నాడు. దాంతో శ్రీరామాంజనేయ లారీ ఓనర్స్ అండ్ డ్రైవర్స్ యూనియన్ సభ్యులు మంగళవారం రాకేశ్‌ను పరామర్శించి వైద్య ఖర్చుల నిమిత్తం రూ.10 వేలు అందజేశారు.

చిట్యాల: డబ్బులు అందిస్తున్న బీఆర్ఎస్ నాయకులు

కార్యక్రమంలో యూనియన్ అధ్యక్షుడు లోడే సత్యనారాయణ, ఉపాధ్యక్షుడు మెట్టు నరేందర్, మెట్టు అచ్చయ్య, రూపని దుర్గయ్య, వంగూరి మల్లేశ్, పాకాల నాగరాజు పాల్గొన్నారు.

భక్తిశ్రద్ధలతో నర్సింహస్వామి జయంతి

నర్సింహస్వామికి పూజలు చేస్తున్న భక్తులు

రామగిరి, మే 21: నల్లగొండలోని పానగల్ సమీపంలోని శంకర గోశాలలోని ప్రహ్లాద వరద లక్ష్మీనరసింహ ఆలయంలో మంగళవారం స్వామి వారి జన్మదిన వేడుకలను భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. ఉదయం స్వామి మూలవిరాట్‌కు అభిషేకం, పుష్పార్చన, లక్ష్మీనర్సింహ సహస్రనామ పారాయణం, సుదర్శనహోమం వేదపండితుల మంత్రోచ్చరణలతో చేశారు. అనంతరం భక్తులకు తీర్థప్రసాదాలు అందజేసి అన్నదానం చేశారు. కార్యక్రమంలో ఆలయ వ్యవస్థాపక అధ్యక్షుడు రాపోలు శ్రీనివాస్, కార్యదర్శి రామాంజనేయులు, డాక్టర్ హిమవంతరెడ్డి అర్చకులు ఫణింద్రశర్మ పాల్గొన్నారు.

పౌష్టికాహారం పక్కదారి పడితే చర్యలు

- ఐసీడీఎస్ పీడీ సక్కుబాయి

ఆనంద్‌నగర్ కాలనీ అంగన్‌వాడీ కేంద్రం
తనిఖీ చేస్తున్న ఐసీడీఎస్ పీడీ సక్కుబాయి

నీలగిరి, మే 21: ప్రభుత్వం చిన్నారులు, గర్భిణులు, బాలింతలకు అందజేస్తున్న పౌష్టికాహారాన్ని పక్కదాని పట్టిస్తే ఏమాత్రం సహించేది లేదని మహిళ, శిశు జిల్లా సంక్షేమ అధికారి బి. సక్కుబాయి అన్నారు. నల్లగొండ పట్టణంలోని మాన్యంచెల్క సెక్టార్ పరిధిలోని ఆనంద్‌నగర్‌తోపాటు పలు అంగన్‌వాడీ కేంద్రాలను మంగళవారం ఆమె తనిఖీ చేశారు. ఈ సందర్భంగా అంగన్‌వాడీ కేంద్రాల్లోని అక్కడ ఉన్న స్టాక్, రికార్డుల్లో ఉన్న స్టాక్‌ను అన్ని కూణ్ణంగా లెక్కించారు. మహిళల్లో రక్తహీనత , చిన్నారుల్లో పౌష్టికాహారం లోపాన్ని అధిగమించేందుకు పోషణ్ అభియాన్ పేరుతో 21 రకాల మ్యాడుల్స్‌ను తీసుకొచ్చిందన్నార